# వాస్తవం

సోమవారం 23.03.2026

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



5


**రైతుభరోసా విడుదల**

**నర్మెట్ట రైతు ఉత్సవాల్లో మీట నొక్కిన సీఎం రేవంత్**

# బాబు గారి సొంత డబ్బా

హైదరాబాద్‌ని అభివృద్ధి చేసింది నేనే అని పదేపదే గొప్పలు చెప్పుకునే చంద్రబాబు అమరావతిని ఏళ్లు గడుస్తున్నా నిలబెట్టలేకపోతున్నారు.వర్షపు నీళ్ళు తోడటానికే వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ కాలం గడుపుతున్నారు.పదేపదే విజనరీ సీఎం చంద్రబాబు అని భజన చేసే భజన మీడియాలకు చంద్రబాబులో ఏం విజనరీ కన్పించిందో తెలియదు కానీ అమరావతిలో మాత్రం వర్షం నీటిని తోడుతున్న విజనరీ కన్పించకపోవడం విడ్డూరం.

## హైదరాబాద్ అభివృద్ధిపై మళ్లీ ఏపీ సీఎం చంద్రబాబు గొప్పలు



4లో

- హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చా
- కృష్ణానది నుంచి నీళ్లు తీసుకొచ్చా
- భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరా
- ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తెచ్చేందుకు అనేకమందితో చర్చించా
- హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరా

ఏపీ సీఎం నారా చంద్రాబు నాయుడు మరోసారి తన స్వంత డబ్బా తనే కొట్టుకున్నారు.అవకాశం దొరికినా దొరకకున్నా...సందర్భం ఉన్నా లేకపోయినా హైదరాబాద్‌ని నేనే అభివృద్ధిని చేశా..సెల్‌ఫోన్‌ని నేనే కనిపెట్టా..మెంథా తుఫాన్‌ని తరిమేశా..కంప్యూటర్‌ని నేనే కనిపెట్టా..కరోనాకి మందుకూడా నేనే కనిపెట్టా అని గతంలో చెప్పి నవ్వులపాలయిన విషయం తెల్సిందే. తాజాగా హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు. హైదరాబాద్‌కు బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు. ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తెచ్చేందుకు అనేకమందితో చర్చించానని అన్నారు. భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని పేర్కొన్నారు.

# 2029లోనూ అధికారం మాదే..

## ఎవరు అడ్డుకున్నా ఆగదు

- సిద్దిపేటలో గెలిచే కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి
- ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలనూ అభివృద్ధి చేస్తాం
- గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకూ సమానంగా నిధులిచ్చాం
- పదేళ్లలో కొడంగల్‌కు ఎన్ని ఇచ్చారో చర్చ పెడదామా!
- రైతులు వరే కాదు.. అన్ని పంటలనూ సాగుచేయాలి
- తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపవద్దు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన టీచర్లున్నారు
- నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభంలో సీఎం రేవంత్

రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే నా తపన. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 28 నెలల్లోనే రూ.1.40 లక్షల కోట్ల నిధులను రైతుల కోసం ఖర్చు చేశాం.



5

### గ్యాస్, విద్యుత్, ఎరువుల పంపిణీలో

# అంతరాయం లేకుండా చూడాలి

**ప్రధాని ఉన్నత స్థాయి సమావేశం**

**ఢిల్లీ:** పశ్చిమాసియా యుద్ధం తీవ్రతతో దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభం, ముడి చమురు కొరత వంటి అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. యుద్ధం కారణంగా భారత్‌లో గ్యాస్ నిల్వలు, విద్యుత్, ఎరువులు సరిపోను ఉన్నాయా? లేదా? అనే అంశంపై కేంద్ర మంత్రులతో ఆదివారం ప్రధాని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసరాలైన గ్యాస్, విద్యుత్, ఎరువుల పంపిణీలో అంతరాయం లేకుండా చూడాలని మోడీ సూచించారు.మూడు వారాలకు పైగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత్ ఇంధన కొరత, గ్యాస్ సరఫరాపై అనిశ్చితి నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశ ప్రజల్లోని భయాలను తొలగించాలనే ఉద్దేశంతో ప్రధానంగా ఇంధన భద్రత,



సరిపోను నిల్వలు ఉండేలా చూసు కోవడం, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించడం వంటి వాటిపై దృష్టి సారించారు.

# జైళ్ల సామర్థ్యం ఎంత?

**ఖైదీలు ఎంత మంది?**

**దేశంలో జైళ్ల పరిస్థితిపై సుప్రీంకోర్టు ఆందోళన**



**న్యూఢిల్లీ, మార్చి 22 :** దేశవ్యాప్తంగా కిక్కిరిసిన జైళ్ల తీరుపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్ల సామర్థ్యం ఎంత?, ఖైదీలు ఎంతమంది ఉన్నారు? జైళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులు ఎందుకు భర్తీ చేయడం లేదు? అంటూ ప్రశ్నించింది. జైళ్లు సంస్కరణకు నిలయాలుగా ఉండాలే తప్ప నరకకూపాలుగా మారకూడదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. జైళ్లలో స్థితిగతులపై దాఖలైన పిటిషన్‌ను సుమోటోగా విచారించిన ద్విసభ్య ధర్మాసనం కేంద్రంతోపాటు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి 1 వరకూ జైళ్లలోని ఖైదీల సంఖ్య, జైళ్ల సామర్థ్యం, రద్దీని తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలపై మే 18లోగా సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అలాగే, జైళ్లలో మహిళా ఖైదీలతోపాటు ఉంటున్న చిన్నారుల దుస్థితిపై ధర్మాసనం కలత చెందింది. ఆ చిన్నారులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, వైద్య సదుపాయాలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 26కు వాయిదా వేసింది.

# కాంగ్రెస్‌కు జీవన్ రాం రాం

- 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తుపైన నిర్ణయం
- జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

**వాస్తవం : జగిత్యాల, మార్చి22 :** తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'కాంగ్రెస్‌లో నాకు గౌరవం లేదు.. ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని అన్నారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొనసాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నారు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా..? అని ప్రశ్నించారు. మేడిగడ్డను రిపేర్ చేసే బాధ్యత లేదా..? అని నిలదీశారు. రైతాంగం సాగునీటికి ఇబ్బంది పడుతోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడినా, ప్రస్తుతం పార్టీలో తనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి (ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి) ఎమ్మెల్యే సంజయ్, ఇతర నేతల చేరికలు, వారికి పార్టీలో ప్రాధాన్యం పెరగడం జీవన్ రెడ్డి అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.తన రాజకీయ భవిష్యత్తును తేల్చుకోవడానికి ఈ నెల 25వ తేదీన జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో తన అనుచరులు, ముఖ్య నేతలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు కార్యకర్తల సూచనల మేరకు



తన తదుపరి కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు.'నాలుగు దశాబ్దాలుగా నాతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వండి. మీ అభిప్రాయం మేరకే నా భవిష్యత్ నిర్ణయం ఉంటుంది' అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డి వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత పార్టీని వీడితే, అది కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బనేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీనియర్లను కాపాడుకోలేకపోతున్నారనే విమర్శలు కాంగ్రెస్ హైకమాండ్‌పై వచ్చే అవకాశం ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. ఆయన స్వతంత్రంగా ఉంటారా లేక మరేదైనా పార్టీలో చేరుతారా అన్నది ఉత్కంఠగా మారింది.

# పెట్రోల్‌తో  తాగు నీటి బాటిళ్లు పోటీ

**తాగే నీరు 750 ఎంఎల్ @ 60/-**
**పాలు 750 ఎంఎల్ @ 48/-**
**పెట్రోల్ 750 ఎంఎల్ @ 80.60/-**
**డీజిల్ 750 ఎంఎల్ @ 72/-**

**60 రూపాయల వాటర్ బాటిల్ లో ఉండేది అమృతమా లేకపోతే దేశంలో దొరకని మినరల్సా?**

**పెట్రోల్‌తో పోటీ పడుతున్న తాగు నీటి బాటిళ్లు ఏ దేశం నుండి దిగుమతి అవుతున్నాయి ?**

**ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా తాగునీటి గాథ**

**వాస్తవం : రాజేంద్రనగర్**

తాగే నీటి ధరలతో పాలు, పెట్రోల్ ధరలు పోటీపడుతున్నాయా లేక పాలు పెట్రోల్ డీజిల్ ధరలతో తాగునీటి ధరలు పోటీ పడుతున్నాయో అర్థం కాని అయోమయ పరిస్థితులు దాపురించాయని జనాలు మండిపడుతున్నారు. ఇదెక్కడో దుబాయిలో అనుకుంటే పొరపాటే. మన నగరంలో అత్తాపూర్‌లోని ఒక సినిమా థియేటర్లో వాటర్ బాటిల్ ధర. సాధారణంగా మనం ఇండ్లలో వాడే పాల ప్యాకెట్ 500 ఎంఎల్ సుమారుగా 32 రూపాయలు. అంటే 750 ఎంఎల్‌కి 48 రూపాయలు. అదేవిధంగా పెట్రోల్ 750 ఎంఎల్ సుమారుగా 80 రూపాయలు, డీజిల్ 750 ఎంఎల్ సుమారుగా 72 రూపాయలు. అదే థియేటర్‌కి వెళ్ళినప్పుడు 750 ఎంఎల్ వాటర్ బాటిల్ 60 రూపాయలు. ఈ 60 రూపాయలలో ఒక్క రూపాయి 43 పైసలు సెంట్రల్ జీఎస్టీ. ఒక్క రూపాయి 43 పైసలు స్టేట్ జీఎస్టీ. ఈ నీటి బాటిల్ పై ఎమ్మార్పీ 90 రూపాయలు ఉండడం మరి విడ్డూరంగా ఉందని జనాల వాదన. ఇది ప్రస్తుతం మన నగరంలోని పరిస్థితి. సామాన్య ప్రేక్షకుడు థియేటర్కు వెళ్లి వాటర్



బాటిల్ కొనుక్కోవాలంటే కూడా ఆలోచించాల్సిన పరిస్థితులు దాపురించాయని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాల కన్నా తాగే నీటి రేటు ఎక్కువగా ఉండడం విచిత్రంగా ఉందని మరికొందరి వాదన. థియేటర్ వాళ్ళు బాటల్లో అమృతం కలుపుతున్నారా లేక ఈ దేశంలో దొరకని మినరల్స్ కలిపి అమ్ముతున్నారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇక థియేటర్లలో దొరికే స్నాక్స్ ధరల గురించి అందరికీ తెలిసిన విషయమే. వాటి ధరల విషయంలో ఎలాంటి హద్దులు ఉండవని జగమెరిగిన సత్యం. సినిమా వాళ్లు ఇష్టం ఉన్నట్లు టికెట్ల రేట్లు పెంచుకోవచ్చు. స్నాక్స్ చివరికి వాటర్ బాటిల్ రేటు కూడా థియేటర్ల యాజమాన్యాల చేతుల్లోనే. రెండున్నర గంటల సినిమా టికెట్ ధరకు తినే స్నాక్స్ ధరలకు పొంతన లేదు. మరి జీఎస్టీ కట్టి టికెట్ కొనుక్కొనే సామాన్య ప్రేక్షకుడిని దోచుకోవడానికేనా అడ్డగోలు రేట్లు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్ బయటి దేశాల నుండి వస్తాయి కాబట్టి వాటికున్న పరిమితులు ధరలు వాటివి. మరి అధిక ధర పెట్టి తాగే నీటి బాటిల్లు ఏ దేశం నుండి దిగుమతి అవుతున్నాయని ప్రజలు ప్రశ్ని




స్తున్నారు. గల్ఫ్ దేశాల్లో, దుబాయిలో తాగునీటి బాటిల్ ధర గూగుల్‌లో సెర్చ్ చేస్తే తెలిసిపోతుంది. దీంతో మన దేశంలో తాగు నీటి బాటిల్ ధరలను బేరీజు వేసుకోవచ్చు. మరి దీనిపై ప్రభుత్వ యంత్రాంగం, జిహెచ్ఎంసి అధికారులు స్పందిస్తారా లేక ప్రజల ఇబ్బందులతో మాకేంటి అని గాలికొదిలేస్తారో వేచి చూడాల్సిందే.

## ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల, మార్చి 22 (వాస్తవం)**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తదితర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో సుమారు 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అమృత్ పథకం కింద క్యాతనపల్లి, చెన్నూర్, మందమర్రి మున్సిపాలిటీలలో త్రాగునీటి, రహదారులు, మురుగు కాలువలు, లైటింగ్ వంటి మౌలిక వసతుల



అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చెరువుల సుందరీకరణ, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ డి.ఎం.ఎఫ్.టి. నిధులతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయని, వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



### పూర్వ విద్యార్థుల

## ఆత్మీయ సమ్మేళనం

**వాస్తవం : తంగళ్ళపల్లి**


రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975- 76 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. కుటుంబ సమేతంగా హాజరైన వీరికి నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. పదవ తరగతిలో తమకు ఎదురైన అనుభవాలను తోటి పూర్వ విద్యార్థులతో పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన బాపిరెడ్డి, ఎన్నిసి నారాయణ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల ప్రతాప్, అర్దం ప్రసాద్, బజ్జూరి పురుషోత్తం, తమ్మిశెట్టి ప్రసాద్, బోడ రవి, కరుణాల భద్రాచలం, పాసికంటి శంకర్, కొడిమ్యాల వేణుగోపాల్, దాసరి నాగేశ్వర్ పాల్గొన్నారు.

## రైతులను విస్మరిస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు**

**వాస్తవం:ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శ లు గుప్పించారు. మండల అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డి, నాయకుడు వరస కృష్ణహరి మాట్లా డుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరిస్తోందని ఆరోపించారు. గత రెండేళ్లుగా రైతు భరోసా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రయ త్నాలు చేస్తోందని, రైతు బీమా విషయంలో ప్రీమి యం చెల్లింపుల్లో ఆలస్యం చేసి రైతులను ఇబ్బం దులకు గురి చేస్తోందని పేర్కొన్నారు. రుణమాఫీ పేరుతో అరకొ



రగా అమలు చేసి రైతులను మోసం చేసిందని విమర్శించారు. వడ్లకు సరైన మద్దతు ధర తోపాటు బోనస్ 500 ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫల మైందని అన్నారు. రెండు సంవత్సరాలు గడి చినా పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించా రు. బడ్జెట్‌లో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో స్పష్టత లేకుండా ప్రజలను మోసం చేస్తోందని, హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వాన్ని నిలదీస్తామని, నిరసనలు చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, అజ్మీర తిరుపతి నాయక్, అజ్మీర రాజు నాయక్, ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, మందాటి రాములు, ఎద్ల సందీప్, మురళీ మోహన్, గుండాడి వెంకటరెడ్డి, పందుల పరిశరాములు పాల్గొన్నారు.



వాస్తవం



# రాజకీయాలు ఎన్నికల సమయం వరకే

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**

**వాస్తవం : చిగురుమామిడి:**

రాజకీయాలు ఎన్నికల సమయం వరకే ఉండాలి,గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు పాలకవర్గం ప్రభుత్వానికి సహకరించినప్పుడే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని నవాబుపేటలో పలు అభివృద్ధి పనులకు ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలు మంజూరు కాగా గ్రామ సర్పంచ్ గుల్ల రజిత రాజుతో కలిసి ఆదివారం నాలుగవ వార్డులో సిసి రోడ్ల నిర్మాణాల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుల్ల రజిత రాజు మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని కాలనీలలో రోడ్లు బాగుండాలని ప్రజలకు భద్రత కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ప్రజా పాలనలో గ్రామాల అభివృద్ధికి ప్రజలు ప్రజా ప్రతినిధులు భాగస్వాములుగా కలిసి రావాలన్నారు. ప్రభుత్వానికి పాలక మండలికి సహకరించాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టే రైతు మహోత్సవ కార్యక్రమంలో రైతులు పాల్గొనాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే నూతన వ్యవసాయ పద్ధతులు,ఆయిల్ ఫామ్ పంటల సాగు పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం స్థాపించడం ఈ ప్రాంతానికి శుభసూచికమన్నారు. రైతులు ఆయిల్ ఫామ్



సాగుతో ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మండల ఏఈ నిరంజన్ రెడ్డి,వార్డు మెంబర్లు బి విజేత,ఎ సుజాత,బి మల్లమ్మ,పి తిరుపతి,బి వేణుగోపాల్,జి రఘుబాబు,కె శ్రీనివాస్,సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్,గ్రామ ప్రజా ప్రతినిధులు కూతురు రవీందర్ రెడ్డి,ఎం రాజేందర్, సామ్రాజ్యం,రమేష్,జి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిచ్చిన షాక్‌తో..బేజారైన భూ నిర్వాసితులు

**విద్య, వైద్యం ,ఇంటికో ఉద్యోగం హామీలేమయ్యాయి**

**లోకల్ వాళ్లు 12 గంటలు పని చేయాలని కార్మికులపై ఒత్తిడి**

**వాస్తవం : కాసిపేట :**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని గ్రామాలైన కోమటి చేను, పల్లం గూడా ,సోమగూడెం ప్రాంతాలలో గత పది సంవత్సరాల క్రితం సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ కోసం రైతుల నుండి వ్యవసాయ భూమిని సేకరించి, ఆ భూమి ఇచ్చిన రైతుల కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని ,మీ ఊరికి విద్యా, వైద్యంతో పాటు త్రాగునీరు లాంటి అన్ని రకాల వసతులు కల్పిస్తామని, మోసపూరిత హామీలు ఇచ్చి ప్రస్తుతం భూమి ఇచ్చిన ఆ బాధితులకు పని కల్పించకుండా మొండి చేయి చూపిన విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. బాధితులు కుమ్మరి శేఖర్, కుమ్మరి శ్రీకాంత్, కుడిమెత చంద్రమౌళి , వెడమ కృష్ణ, తిరుపతి, తాము గత పది సంవత్సరాలుగా కేకే-2 ఓపెన్ కాస్ట్‌లో దుర్గా ,ఆర్ వి ఆర్ కంపెనీలలో డంపర్ ఆపరేటర్లుగా పనిచేశామని ,ఇప్పుడు కొత్తగా వచ్చిన "ఎక్స్‌ప్రెస్ వే "లిమిటెడ్ కంపెనీ మాత్రం భూ నిర్వాసితులైన మాకు కాకుండా.. ఇతర ప్రాంతాలు గోదావరిఖని ,ఆసిఫాబాద్, ఐబి ,తాండూరు, తిర్యాని నుంచి వర్కర్స్‌ని తీసుకుంటూ.. భూమి ఇచ్చిన మాకు మొండి చేయి చూపెడుతున్నారని బాధితులు రోదిస్తున్నారు. ఇదేమిటని భూ నిర్వాసితులు కేకే-2, అడ్మిన్ మేనేజర్ ని అడుగగా.. మీరు పని చేయాలనుకుంటే రోజుకు 12 గంటలు పనిచేయాలని, లేకపోతే ఇంటికి వెళ్ళిపోవాలని బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారన్నారు. రేపు రా..! ఎల్లుండి రా రోజుకో కొత్త కథ చెప్తూ.. కాలయాపన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని చెప్పుకొచ్చారు, ఇక గత్యంతరం లేక కార్మిక సంఘాలను పెద్దమనుషులను తీసుకొని వెళ్లి మాట్లాడితే.. ఓసి అడ్మిన్ మేనేజర్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మా దగ్గరి బంధువని, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోం డంటూ.. భయ భ్రాంతులకు గురి



చేస్తున్నారని, బాధితుడు తిరుపతి ప్రజా సంఘాల నాయకుడైన స్టేట్ ప్రెసిడెంట్ దుర్గం గోపాల్‌ని కలిసి మాకు న్యాయం అందేలా చూడాలని కోరారు. ఈ విషయంపై దుర్గం గోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తెలంగాణ ప్రజలను మాత్రం ఆంధ్ర వలసదారులు ఇంకా.. బానిసలుగానే చూస్తున్నారని, రాజ్యాంగానికి విరుద్ధంగా..12 గంటల పని చేయాలని ఒత్తిడికి గురి చేస్తున్నారని, భూ నిర్వాసితుల హక్కులను కాలరాయడం సరికాదని ఇకనైనా ఇది మానుకొని ముందుగా భూనిర్వాసితులను పనిలోకి తీసుకొని ఉపాధి కల్పించాలని, లేనియెడల ప్రజా సంఘాలు కార్మిక సంఘాలతో మమేకమై బాధితులకు న్యాయం అందేవరకు చుట్టుపక్క గ్రామాల ప్రజలను కూడగట్టుకుని ఉద్యమ రీతిలో పోరాడతామని హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలి

**ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అవగాహన**

**నీటి సంరక్షణపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపు**

**వాస్తవం : వర్ధన్నపేట**


ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. రంగోలి ముగ్గులు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా మితంగా వినియోగించాలని సూచించారు. భూగర్భ జలాల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ విధానాలు, నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. నీరు జీవానికి మూలాధారం కావున భవిష్యత్ తరాల కోసం దాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశిం




చారు మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి విధానాన్ని డెమో ద్వారా ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ సునీత, వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, కొత్తపల్లి సర్పంచ్ సునీత, స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు గారి సొంత డబ్బా

హైదరాబాద్‌ని అభివృద్ధి చేసింది నేనే అని పదేపదే గొప్పలు చెప్పుకునే చంద్రబాబు అమరావతిని ఏళ్లు గడుస్తున్నా నిలబెట్టలేకపోతున్నారు.వర్షపు నీళ్ళు తోడటానికే వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ కాలం గడుపుతున్నారు.పదేపదే విజనరీ సీఎం చంద్రబాబు అని భజన చేసే భజన మీడియాలకు చంద్రబాబులో ఏం విజనరీ కన్పించిందో తెలియదు కానీ అమరావతిలో మాత్రం వర్షం నీటిని తోడుతున్న విజనరీ కన్పించకపోవడం విడ్డూరం.



## హైదరాబాద్ అభివృద్ధిపై మళ్లీ ఏపీ సీఎం చంద్రబాబు గొప్పలు

హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చా

కృష్ణానది నుంచి నీళ్లు తీసుకొచ్చా

భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరా

ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తెచ్చేందుకు అనేకమందితో చర్చించా

హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరా

ఏపీ సీఎం నారా చంద్రాబు నాయుడు మరోసారి తన స్వంత డబ్బా తనే కొట్టుకున్నారు.అవకాశం దొరికినా దొరకకున్నా...సందర్భం ఉన్నా లేకపోయినా హైదరాబాద్‌ని నేనే అభివృద్ధిని చేశా..సెల్‌ఫోన్‌ని నేనే కనిపెట్టా..మెంథా తుఫాన్‌ని తరిమేశా..కంప్యూటర్‌ని నేనే కనిపెట్టా..కరోనాకి మందుకూడా నేనే కనిపెట్టా అని గతంలో చెప్పి నవ్వులపాలయిన విషయం తెల్సిందే. తాజాగా హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు. హైదరాబాద్‌కు బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు. ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తెచ్చేందుకు అనేకమందితో చర్చించానని అన్నారు. భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని పేర్కొన్నారు.



కె.ఆర్ ఉన్నమాట

ఏపీ సీఎం నారా చంద్రాబు నాయుడు మరోసారి తన స్వంత డబ్బా తనే కొట్టుకున్నారు.అవకాశం దొరికినా దొరకకున్నా...సందర్భం ఉన్నా లేకపోయినా హైదరాబాద్‌ని నేనే అభివృద్ధిని చేశా.. సెల్‌ఫోన్‌ని నేనే కనిపెట్టా..మెంథా తుఫాన్‌ని తరిమేశా..కంప్యూటర్‌ని నేనే కనిపెట్టా..కరోనాకి మందుకూడా నేనే కనిపెట్టా అని గతంలో చెప్పి నవ్వులపాలయిన విషయం తెల్సిందే. తాజాగా హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు. హైదరాబాద్‌కు బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు. ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తెచ్చేందుకు అనేకమందితో చర్చించానని అన్నారు. భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీలో సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ నిర్వహించారు. ఏఐ వినియోగం, విస్తరణ లక్ష్యంగా ఈ సదస్సులో చర్చించారు. ఈ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. గతంలో కేవలం మంజీరా నుంచే తాగునీరు వచ్చేదని పేర్కొన్నారు. కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నుంచి తాగునీరు తీసుకొచ్చామని తెలిపారు. హైదరాబాద్‌కు ఐఎస్‌బీ తీసుకు రావడానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం 5 వేల ఎకరాలు సేకరించామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అయితే గొప్పలు చెప్పుకోవడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి సాటిరాగల వారు మరొకరు ఉండరనేది కాదనలేని సత్యం.చంద్రబాబు చెప్పుకునే గొప్పలకు భజన మీడియా, ఎల్లో పార్టీల మీడియా ఆకాశానికెత్తుతూ అహెూ..బ్రహ్మాండం..రాజాధిరాజా..రాజా విక్రమార్క అంటూ సదరు మీడియా తాళాలు వేయడం తెల్సిందే.అయితే హైదరాబాద్ నగరం అనేది కొన్ని వందల సంవత్సరాల చరిత్రకల నగరం.కాలక్రమేనంలో అనేక రంగాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందుతూ వస్తోంది.నిజాం పాలకుల నుంచి నేటి రేవంత్ రెడ్డి సర్కార్ వరకు అభివృద్ధి పరంపర నడుస్తోంది.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక టెక్నాలజీతోపాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిందే.వాస్తవానికి హైదరాబాద్ నగరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కూడా రాజధానిగానే ఉంది. అలాంటప్పుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగింపు అనేది సర్వసాధారణ అంశమే.ముఖ్యమంత్రులుగా ఎల్లయ్య ఉన్నా పుల్లయ్య ఉన్నా అభివృద్ధి కార్యక్రమాల కొనసాగింపు జరగాల్సిందే.మరి అలాంటప్పుడు పదేపదే హైదరాబాద్‌ని అభివృద్ధి నేనే చేశా అని చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడంలో అర్థమే లేదు.వాస్తవానికి చంద్రబాబు అనంతర కాలమే హైదరాబాద్ గొప్ప నగరంగా అభివృద్ధి చెందుతోంది.హైటెక్ సిటీకి మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి పురుడుపోయగా చంద్రబాబు కాలంలో పూర్తయింది.అయితే హైటెక్ సిటీ అభివృద్ధి వెనక రియల్ ఎస్టేట్ దందా నడిపినట్లుగా ఆరోపణలున్నాయి. అదేవిధంగా మెట్రో రైలు,ఔటర్ రింగు రోడ్డు విషయంలో కూడా చంద్రబాబు పాత్ర ఉన్నదన్నది అవాస్తమే. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనా కాలంలోనే శంశాబాద్ ఎయిర్‌పోర్టు,ఔటర్‌రింగు రోడ్డు పనులు,మెట్రో రైలు మార్గాలకు చర్యలు తీసుకున్నారు.తర్వాత కాలంలో కేసీఆర్ హయాంలో ఈ అభివృద్ధి పనులు కొన్ని పూర్తయిన విషయం తెల్సిందే.ఇక హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పాలనా కాలంలోనే ఎక్కువ ప్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంతో పాటు తెలంగాణకే తలమానికంగా ఉన్న సచివాల నిర్మాణంతో పాటు అనేక కట్టడాలు పూర్తయ్యాయి.ఇక తెలంగాణ రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు,తాగు నీటి ప్రాజెక్టులు కాంగ్రెస్ పాలనాకాలంతోపాటు బీఆర్ఎస్ పాలనా కాలంలోనే గణనీయంగా నిర్మింబడ్డాయి.పైగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరువు రాజ్యమేలేది.విద్యుత్ కట్‌కటలు ఉండేవి. వాస్తవానికి చంద్రబాబు పాలనాకాలంలో ఆయనకు గొప్ప పేరు తీసుకొచ్చిన ఒక్క పథకం కాని ప్రాజెక్టుకాని లేదని చెప్పడానికి సంకోచం అక్కర్లేదు.అందుకేనేమో పదేపదే హైదరాబాద్‌లో అభివృద్ధి నేనే చేశా..బిల్‌క్లింటన్‌ని నేనే రప్పించావంటి ఊకదంపుడు ప్రసంగాలతోనే చంద్రబాబు రాజకీయం ముగిసేలా ఉంది.సరే హైదరాబాద్‌ని చంద్రబాబు మాత్రమే గొప్పగా అభివృద్ధి చేశారనుకుందాం.మరి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయినప్పుడు మొదట ముఖ్యమంత్రిగా అశకాశం ఇచ్చింది చంద్రబాబుకే కదా? మరి ఆ ఐదేండ్లు చంద్రబాబు ఏం చేశారు? కేవలం గ్రాఫిక్స్‌లో అదిగో అమరావతి..ఇదిగో సింగపూర్ అంటూ ప్రజలన్ని ఐదేండ్ల పాటు భ్రమల్లో ఉంచి తీరా ఎన్నికల్లో దారుణంగా ఓటమి చెందిన విషయం తెల్సిందే.అనంతరం వైఎస్ జగన్ పరిపాలనా కాలంలో అరాజకం నడిచిందంటూ చేసిన ప్రచారాన్ని నమ్మటమో లేక కూటమితో చంద్రబాబు మళ్ళీ సీఎం కాగలిగారు.అయితే ఇప్పుడు చంద్రబాబు భారీ మెజార్టీతో ముఖ్యమంత్రి పదవిని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో దారుణంగా విఫలమయ్యారనే విమర్శలు సర్వత్రా ఉన్నాయి.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే ఇప్పటికిప్పుడు ఏపీలో ఎన్నికలు జరిగితే చంద్రబాబు నాయుడుకి దారుణ ఓటమతి తప్పదనే పరస్థితి క్షేత్రస్థాయిలో ఉంది. అమరావతి నిర్మాణం వర్షపు నీళ్ళు తోడటంతోనే కాలం గడిచేలా ఉంది.ఎక్కడి నిర్మాణం అక్కడే అన్న చందంగా అమరావతి పరిస్థితి ఉంది.మరి హైదరాబాద్‌ని అభివృద్ధి చేసింది నేనే అని పదేపదే గొప్పలు చెప్పుకునే చంద్రబాబు అమరావతిని ఏళ్లు గడుస్తున్నా నిలబెట్టలేకపోతున్నారు.వర్షపు నీళ్ళు తోడటానికే వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ కాలం గడుపుతున్నారు.పదేపదే విజనరీ సీఎం చంద్రబాబు అని భజన చేసే భజన మీడియాలకు చంద్రబాబులో ఏం విజనరీ కన్పించిందో తెలియదు కానీ అమరావతిలో మాత్రం వర్షం నీటిని తోడుతున్న విజనరీ కన్పించకపోవడం విడ్డూరం.అయితే హైదరాబాద్‌ని నేనే అభివృద్ధి చేశా అని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటుంటే ఆ గొప్పలని ఔను నిజమే అని భజన చేసే కొందరు నేతలు ఉండటం దౌర్భాగ్యం.హైదరాబాద్ అనేది ఓ గొప్ప చారిత్రక నగరం.ఎవరున్నా లేకున్నా..కాలానుగుణంగా హైదరాబాద్ మహానగరం అభివృద్ధిలో మార్పులు జరగాల్సిందే.అది ఎవరి గొప్పతనమో అని చెప్పడం..చెప్పుకోవడం రాజకీయ వైకల్యమే.ఈ విషయాన్ని మరచిన చంద్రబాబు పదే పదే హైదరాబాద్ నిర్మాత నేనే..శిల్పిని నేనే అని చెప్పుకోవడం మానసిక రుగ్మతేకాక రాజకీయ వైకల్యమే అవతుంది.మరి చంద్రబాబు ఈ విషయాన్ని ఇప్పటికైనా గమనంలోకి తీసుకుని హైదరాబాద్ సంగతి మరచి అమరావతి నిర్మాణం మీద దృష్టి నిలపాల్సిన అవసరం ఉంది.

.......................


మానసాని కృష్ణారెడ్డి
9618616110

# పైరవీలకు పరిమితమైన ఎఐటియుసి

**-ఎఐటియుసి విమర్శలు సిగ్గుచేటు-**

**వాస్తవం, మందమర్రి మార్చి 22:**

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి కార్మిక సమస్యలు పరిష్కరించడం మరిచి, సమస్యలపై పోరాటం చేయలేక, కాంగ్రెస్ పార్టీని, ఐఎన్టియుసి యూనియన్‌ని విమర్శించడం సిగ్గుచేటని సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్యలు అన్నారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు దాటిన, గెలిచిన ఎర్ర జెండా సంఘమైన ఏఐటియుసి కార్మికుల డిమాండ్లను నెరవేర్చలేదని, ఉపయోగకర ఒప్పందం ఏ ఒక్కటి చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి యాజమాన్యంతో స్ట్రక్చరల్ సమావేశంలో సమస్యలపై చర్చలు జరపకుండా, సమస్యలపై యాజమాన్యాన్ని నిలదీయకుండా, సమావేశాలు బహిష్కరించి నేడు కార్మికుల వద్దకు వచ్చి, సమావేశంలో పాల్గొనలేదంటూ,కార్మికులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై, ఐఎన్టియుసిలపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ, నిందలు వేయడం శోచనీయమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పొత్తుతో గెలిచిన సిపిఐ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిత్యం సింగరేణి, సిఎండి కార్యాలయాలలోనే ఉంటూ, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ల చుట్టు ప్రదక్షిణలు చేస్తూ, పైరవీలకే పరిమితమై, కార్మికుల హక్కులను మరిచి, నేడు కాంగ్రెస్ పైన విమర్శలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ పాలనలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిని దోచుకుంటున్న ఏనాడు సిపిఐ నేతలు ప్రశ్నించకుండా, నేడు సింగరేణి పరిరక్షణకు పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. ఐఎన్టియుసి కృషితో కాంగ్రెస్ పార్టీ సింగరేణిలో డిపెండెంట్‌ల వయస్సు 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తికి సిద్ధం చేయడం జరిగిందని గుర్తు చేశారు. గుర్తింపు సంఘం ఓడినా, ఐఎన్టియుసి నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ, కార్మిక సమస్యల



పరిష్కారానికి పోరాడుతుందని స్పష్టం చేశారు. గత ఎనిమిది నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోతే యాజమాన్యాన్ని నిలదీయకుండా, పోరాటాలు చేయకుండా, కాంగ్రెస్, ఐఎన్టీయూసీ లను విమర్శించడం సరికాదన్నారు. ఏఐటియుసి నాయకులు తమ వైఫల్యాన్ని అంగీకరిస్తే ఐఎన్టియుసి కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి పోరాడుతుందన్నారు. తెలిపారు. గత బిఆర్ఎస్ హయాంలో టీబీజీకేఎస్ సింగరేణిలో ఎన్నికలు నిర్వహించకుండా గుర్తింపుకు సంఘంగా కొనసాగగా, నేడు ఏఐటియుసి సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా అనైతిక పొత్తుతో గెలిచి, డిసెంబర్ 23 నాటికి రెండు సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన, తాము ధృవీకరణ పత్రం ఆలస్యంగా తీసుకున్నామని, యాజమాన్యానికి తొత్తుగా మారి, కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఏఐటియుసి హయాంలో కార్మిక హక్కులు సాధించినవి శూన్యమని ఎద్దేవా చేశారు. ఏరియాలో క్వార్టర్ ల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కార్మికులు విధులు నిర్వహించేందుకు సరైన పనిముట్లు లేవని, కార్మికులపై పనిభారం మోపుతున్న ప్రశ్నించే నాధుడే లేడని ఆరోపించారు. గుర్తింపు సం ఘం నాయకులు యాజమాన్యానికి కొమ్ము కాస్తూ పైరవీలకే పరిమితమయ్యారని, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వై సత్యనారాయణ, కేంద్ర కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి పి ఓదేలు, నాయకులు బి సదయ్య, కే తిరుపతి, ఎన్ సాంబయ్య, పైడిపల్లి శ్రీకాంత్, కే బాబు, కొమురయ్య, రాములు, కిషోర్ లు పాల్గొన్నారు.

వాస్తవం



రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు. ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి సోమవారం నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు.

# రైతును రాజు చేయడమే లక్ష్యం

## రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

- పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నాం
- ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నాం
- 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు
- రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నాం
- వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి
- 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటాం
- రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదు
- పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా భరోసా
- మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై దృష్టి పెట్టాలి
- పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుంది
- ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం



**వాస్తవం : సిద్దిపేట, మార్చి22 :**

రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు. ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి సోమవారం నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. ఆదివారం సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు. పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు. 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.750 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని ప్రస్తావించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటామని తెలిపారు. కొడంగల్‌లోనూ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదన్నారు. రైతులు పంటల మార్పిడికి కృషి చేయాలని సూచించారు. పంటల మార్పిడికి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.ప్రతి పంచాయతీ అంకాపూర్‌లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు అదానీ, అంబానీ వంటివారు మాత్రమే సౌర విద్యుత్ వ్యాపారం చేసేవారని అన్నారు. తమ ప్రభుత్వం మహిళలతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించిందని ప్రస్తావించారు. మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. పిల్లలను ప్రైవేట్ బడుల్లో చదివించాలనే ఆలోచన చేయొద్దని అన్నారు. ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. విద్యార్థులకు పాలు, రాగి, జావ, పౌష్టికాహారం అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

---

- సిద్ధిపేటలో గెలిచే కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి
- ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలనూ అభివృద్ధి చేస్తాం
- గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లకూ సమానంగా నిధులిచ్చాం
- పదేళ్లలో కొడంగల్‌కు ఎన్ని ఇచ్చారో చర్చ పెడదామా!
- రైతులు వరే కాదు.. అన్ని పంటలనూ సాగుచేయాలి
- తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపవద్దు
- ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన టీచర్లున్నారు
- నర్మెట్టలో పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభంలో సీఎం రేవంత్

# 2029లోనూ అధికారం మాదే..

## ఎవరు అడ్డుకున్నా ఆగదు



**రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే నా తపన. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 28 నెలల్లోనే రూ.1.40 లక్షల కోట్ల నిధులను రైతుల కోసం ఖర్చు చేశాం.**

**సిద్ధిపేట, మార్చి 22 ( వాస్తవం):** ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై తనకు ఎలాంటి వివక్షా లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలను సమాన దృష్టితో చూస్తానన్నారు. వివక్ష గురించి మాట్లాడాలంటే ఆనాడు కొడంగల్‌కు ఎన్ని నిధులిచ్చారో, తాము అధికారంలోకి వచ్చాక గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లకు ఎన్ని నిధులిచ్చామో చర్చిద్దాం రావాలని బీఆర్ఎస్‌కు సవాల్ చేశారు. "పదేళ్లు ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు. పదేళ్లు మమ్మల్ని ఆశీర్వదిస్తారు. ఎవరు అడ్డుకున్నా ఆగదు. 2029లో మళ్లీ మాదే అధికారం" అని ప్రకటించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో రూ.300 కోట్లతో నిర్మించిన పామాయిల్ కర్మాగారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దీంతోపాటు రూ.50 కోట్లతో ఏర్పాటు చేయనున్న రిఫైనరీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ.. సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. ఈ నియోజకవర్గంలో ఒకే కుటుంబం వారికి అవకాశం కల్పిస్తున్నారని, మార్పు చేస్తే మంచి జరుగుతుందో లేదో చూడండని ప్రజలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపించే బాధ్యతను మంత్రులు దామోదర రాజనర్సింహకు, వివేక్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. సిద్ధిపేటపై తమకు ఎలాంటి వివక్ష లేదని, అధికారులు కూడా నిధుల విషయంలో పూర్తిగా సహకరించాలని అన్నారు. వివక్ష ఉంటే ఇక్కడ పామాయిల్ ఫ్యాక్టరీని కట్టించేవాళ్లం కాదని, దానిని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడినని చెప్పారు. ఇక్కడున్న ఎమ్మెల్యే కోసం ఫ్యాక్టరీ కట్టలేదని, రైతుల కోసం నిర్మించామని స్పష్టం చేశారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం సుభిక్షంగా ఉండలేవని సీఎం రేవంత్ అన్నారు. రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే తన తపన అని చెప్పారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 28 నెలల్లోనే రూ.లక్షా 40 వేల కోట్ల నిధులను రైతుల కోసం ఖర్చు చేశామని తెలిపా రు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం ప్రతినెలా రూ.2,533 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే.. తాము 28 నెల ల్లో ప్రతినెలా రూ.5500 కోట్ల చొప్పున రైతు సంక్షేమం కోసం వెచ్చించామని వివరించారు. దేశంలోనే అత్యధికంగా వరి పంట పండించే రాష్ట్రంగా తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం పేర్కొన్నారు. కానీ, వరిపంట సాగు చేయడం వల్ల రైతులకు ఆశించిన లాభాలు ఉండవని, పంట మార్పిడి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వరి ఒక్కటే కాకుండా అన్ని రకాల పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహిస్తామన్నారు. రైతులు పండించే ప్రత్యామ్నాయ పంటలకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 3లక్షల ఎకరాల్లో పామా యిల్ పంట సాగు చేస్తున్నారని, దీనిని 10లక్షల ఎకరాలకు తీసుకెళ్తామని ప్రకటించారు. ఇతర దేశాల నుంచి నిత్యావసరాలను దిగుమతి చేసుకునే పరిస్థితి లేకుండా ఇక్కడి అవసరాలను ఇక్కడే తీర్చుకునేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలన్నారు. 'ప్రతి పంటనూ లాభసాటిగా మార్చడమే బంగారు తెలంగాణ' అని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తమ ప్రభుత్వానికి అంకాపూర్ గ్రామ రైతులే ఆదర్శమని సీఎం అన్నారు. అక్కడి రైతులు మిగిలిన వారికి విభిన్నంగా పసుపు పండించి ఆర్థికంగా బలోపేతమయ్యారని చెప్పారు. ఇక రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, వీరి సంఖ్యను కోటికి పెంచేలా కృషి చేస్తామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబడాలని, వారి కోసం ఎక్కడి నుంచైనా నిధులు తెస్తానని, ఇప్పటికే రూ.57 వేల కోట్ల రుణాలు ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని, నిష్టాతులైన ఉపాధ్యాయులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని చెప్పారు. ఇంజనీరింగ్, డాక్టర్ చదువుల కంటే పాలిటెక్నిక్, ఐటీఐ చదివిన వారికి ఉద్యోగాలు త్వరగా వస్తున్నాయని, అందుకే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్య బోధన చేయిస్తున్నామని వివరించారు.దేశాల మధ్య జరిగే యుద్ధం వల్ల యూరియా, ఎరువుల కొరత వచ్చే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అందుకే రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలోని ఎరువులను పూర్తిగా తెలంగాణలోని రైతులకే వినియోగించుకునేలా కేంద్రం ప్రకటన చేయాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రుల సహకారం అవసరమన్నారు. వారు ప్రధాని మోదీని కలిసి దీనిపై చర్చించాలన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం విషయాల్లో సమన్వయంగా ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పెద్దరైతు పాలిస్తున్నారని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, రైతు బిడ్డగా, రైతుల కళ్లలో ఆనందం కోసమే రేవంత్‌రెడ్డి తపిస్తుంటారని చెప్పారు. కొంతమంది అధికారం కోసం గోతికాడి నక్కల్లా చూస్తున్నారని, వారికి రైతులే తగిన బుద్ధి చెబుతారన్నారు. యూరియా కొరత సమయంలో రైతుల బాధలు, వారి చెప్పులు చూసి సంతోషపడిన ఘనత ప్రతిపక్ష పార్టీలదని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కారుకూతలు మానుకో వాలన్నారు. తెల్లకాగితాన్ని నల్లగా మార్చడం తప్ప పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణంలో బీఆర్ఎస్ పాత్ర ఏమీ లేదన్నారు.

# ఉద్యమంలో ప్రాణాలు ఫణంగా పెట్టిన ఉద్యమకారులు



### బిఆర్ఎస్ పార్టీకి అమరుల కుటుంబాల ఉసురు తగిలింది
### ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి
### అమరవీరుల త్యాగాలు జాగృతి వృధా కానివ్వదు
### మల్లేశం సంస్మరణ సభలో జాగృతి రాష్ట్ర నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఉద్యమకారుల కుటుంబాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గిరిపల్లిలో ఆత్మహత్య చేసుకున్న ఉద్యమకారుడు మల్లేశం సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. పిడికెడు మందితో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం వువ్వెత్తున లేచి మలుపు తిప్పగా, పదేళ్లపాటు అధికార అనుభవించిన పెద్ద మనుషులు ఉద్యమానికి ఊపిరి పోసిన వారిని మర్చిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమంలో సర్వం కోల్పోయిన వేలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతుండగా, వారి గురించి ఆలోచించిన పాపాన పోలేదని విమర్శించారు. ఫలితంగా వారు అధికారానికి దూరం కాగా, ఉద్యమాన్ని అణచిన తెలంగాణ వ్యతిరేకులకు పెద్దపీట వేసినట్లు ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమకారుల గురించి ఆలోచిస్తే ఇన్ని సమస్యలు తలెత్తేవి కాదని, దోచుకోవడం, దాచుకోవడానికి మాత్రమే పరిమితమైన కొంతమంది నేతల దృష్టికి తాను గజ్వేల్ ప్రాంత ఉద్యమకారుల అంశాన్ని తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. సర్వం దార పోసిన ఉద్యమకారుల ఉసురు ఊరకే పోదని, ఆ కుటుంబాల ఆహాకారాలు, ఆవేదనతో మంట గలవడం ఖాయమని చెప్పారు. అయితే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను దరిచేర్చుకొని ఆదుకునే చర్యలకు పూనుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఆర్థికంగా లబ్ధి పొందిన, పదవులు అనుభవిస్తున్న నేతలు ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించగా, నేటికీ కార్యరూపం దాల్చలేదని వివరించారు.

# రజక సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్షులుగా నేతికుంట బాలేష్

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో ఆదివారం నూతనంగా రజక సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రజక సంఘం సభ్యులంతా కలిసి అధ్యక్షులుగా నేతికుంట బాలేష్ ని యునానిమస్గా నియమించారు.గౌరవ అధ్యక్షులుగా నేతికుంట వెంకటేష్,ప్రధాన కార్యదర్శిగా నేతికుంట కిరణ్,ఉపాధ్యక్షులుగా నేతికుంట రమేష్,శ్రీనివాస్,కార్యదర్శి నేతికుంట గణేష్,డైరెక్టర్లుగా నేతికుంట నరసింహ,నర్సింగరావు,ఆర్గనైజర్ శివరాం,అనాధికారి దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ,వెంకటేష్,చిన్న బాబు,సురేష్,లక్ష్మణ్ లను అనుకున్నారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు నేతికుంట బాలేష్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగుతానని అన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికి అదే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళ్ళకల్ గ్రామ రజక సోదరులందరూ పాల్గొన్నారు..



# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏకాంత పూజలు

వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా 4వ రోజు ఆదివారం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సీతారాముల స్వామివారికి పంచోపనిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ రామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు.శ్రీరామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీరామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను పట్టణాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏకాంతంగా పూజలు నిర్వహించారు.



# రైతు ఉత్సవాలకు వెళ్లిన వేములవాడ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాస్తవం : వేములవాడ

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట లో ఆదివారం నిర్వహించే రైతు ఉత్సవాలకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ లు, వేములవాడ మండలం లోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రె స్ పార్టీ నాయకులు, రైతులు బయలుదేరారు.సిద్ధిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో జరుగుతున్న తెలంగాణ రైతు ఉత్సావాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన, రైతు భరోసా మొదటి విడుత నిధుల విడుదల చేయనున్నారు.ఈ కార్యక్రమానికి వేములవాడ మం డలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు బయలుదేరారు.



# రైతు ఉత్సవాలకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వాస్తవం : చందుర్తి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్ధిపేట జిల్లాలో నర్మెట్టలో ఆదివారం నిర్వహించే రైతు ఉత్సవాలకు చందుర్తి మండలం లోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు బయలుదేరారు.సిద్ధిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో జరుగుతున్న తెలంగాణ రైతు ఉత్సావాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన, రైతు భరోసా మొదటి విడుత నిధుల విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎన్గల్, మర్రిగడ్డ గ్రామాలనుండి బయలుదేరారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన పొడిశెట్టి వినయ్ రామాయంపేట నుండి దౌల్తాబాద్ కి బైక్ పై వస్తున్న క్రమంలో గోవిందా పూర్ గ్రామ మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వినయ్ కింద పడిపోయాడు. అతని కుడికాలు మోకాలు దగ్గర ఎముక విరగడంతో వెంటనే అక్కడ స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ భాను ప్రకాష్, పైలట్ డి. నర్సింలు సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సిద్దిపేటకు తరలించారు.అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్, కోఆర్డినేటర్ కిరణ్ లు తెలిపారు.

# నేరడిగుంట ఎక్స్ రోడ్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నేతాజీ సంఘం




వాస్తవం : అందోలు

ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామ పంచాయతీ పరిధి లోని నేరడిగుంట ఎక్స్ రోడ్డు లో చలివేంద్రాన్ని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.నేరడిగుంట ఎక్స్ రోడ్ నిత్యం రద్దీగా ఉండటం చుట్టూ పది గ్రామాల ప్రజలు వ్యాపార నిమిత్యం వస్తుంటారు.ఎండలు బాగా కొడుతుండటంతో సామాన్య ప్రజలు బాటిల్ వాటర్ ఇరవై రూపాయలు కొనలేక దాహంతో ఉండకూడదు అనే సంకల్పంతో చలి వేంద్రం ఏర్పాటు చేసి మట్టుకుండలో మినరల్ వాటర్ పోస్తున్నమ్మని నేతాజీ యువజన సంఘం నాయకులు తెలిపారు.ప్రజల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన నేతాజీ యువజన సంఘ చుట్టూ పక్కల ప్రజలు అభినందించారు.

వాస్తవం



# కరాటేతో ఆత్మరక్షణ

## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





వాస్తవం : వేములవాడ

నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికి అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో ఒ కి నా వా స్పోర్ట్స్ కరాటే అకాడమీ 35 వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ .... కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. గత 35 సంవత్సరాల నుండి ఓకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ ద్వారా అకాడమీ వేలాదిమంది విద్యార్థులను కరాటే క్రీడాకారులుగా క్రీడాకారులను తీర్చిదిద్దడం అభినందనీయమని కొనియాడారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. కరాటే మాస్టర్ మన్నాన్ ఇలాగే ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని నా ఆకాంక్షించారు. కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. ఇది యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుందని అన్నారు. కరాటే విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. కరాటే సాధన ద్వారా శరీరం చురుకుదనం పొందడంతో పాటు ప్రమాద సమయంలో తక్షణ స్పందన సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ ఆది శ్రీనివాస్‌కు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం





## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనుల పరిశీలన

వాస్తవం : రుద్రంగి

సాగునీరు లక్ష్యమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రుద్రంగి మండల కేంద్రసివారు లోని కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఆదివారం ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ప్రజల అభ్యున్నతి, రైతుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, త్వరలోనే కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులను బిఆర్ఎస్ పార్టీ శంకుస్థాపన చేసి మర్చిపోయిందని, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనుల ప్రారంభానికి పాదయాత్ర నిర్వహించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకిగానే పనులు ప్రారంభమయ్యాయని, త్వరలో రైతులకు సాగునీరు అందుతుందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం నిర్వహణ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షుడు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం భాగంగా 24 గంటల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, “బీజేపీ అంటేనే క్రమశిక్షణకు ప్రతీక. ఈ పార్టీ కార్యకర్తలు నిబద్ధతతో, సిద్ధాంతాలతో ముందుకు సాగుతారు. కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన బీజేపీ, నేడు దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బలమైన పార్టీగా ఎదగడం క్రమశిక్షణ వల్లే సాధ్యమైంది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, సీనియర్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శులు నంది నరేష్, కృష్ణహరి, అలాగే ఇతర సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో డ్రైనేజీ పనుల ప్రారంభం





వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో ఆదివారం సర్పంచ్ వంకాయల గౌతమి-ప్రశాంత్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. నేవురి దేవరాజు ఇంటి నుండి నెలకొన్న మురుగునీటి సమస్యను పరిష్కరించే దిశగా గ్రామ పాలకవర్గం కీలక అడుగు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంకాయల గౌతమి మాట్లాడుతూ....గత పదేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు డ్రైనేజీ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ దృష్టికి వచ్చిన వెంటనే నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. ఎన్నేళ్లుగానో పెండింగ్ లో ఉన్న పనులు ఇప్పుడు కార్యరూపం దాల్చడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధిలో రాజీ పడకుండా మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పాలకవర్గం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పూండ్ర రాజిరెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతి కాంగ్రెస్ లక్ష్యం



వాస్తవం : కొడిమ్యాల

రైతు భరోసా నిధులు మొదటి విడతలో భాగంగా 70 లక్షల మంది రైతులకు ఎకరాకు 6000 చొప్పున 3590 కోట్ల రూపాయలు సిద్దిపేట జిల్లాలో నార్మట్ట సభలో విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేసినందుకు జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజపాలన లో భాగంగా రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, మండల సర్పంచ్లు నేరెళ్ల మహేష్, బొడ్డేలి భరత్, మాజీ సర్పంచ్లు మ్యాకల మల్లేశం, పర్లపల్లి ప్రసాద్, కిసాన్ సెల్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, మైనార్టీ నాయకులు హుసేన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్, వెంకీ సోమ, జలంధర్, జామల్పురి నిఖిల్, రంజిత్, నాయకులు ముమ్మాడి స్వామీ, పిడుగు లక్ష్మారెడ్డి, కోగురి లచ్చయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి నూతన కార్యవర్గం ఎన్నిక

వాస్తం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామం లోని వేణుగోపాల స్వామి నూతన ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అధ్యక్షులుగా రోకండ్ల విద్యాసాగర్ రావు ఉపాధ్యక్షులుగా పెద్ద కుంటయ్య,కాసుగంటి రాజు, తూడి వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి పరశురాములు సహాయ కార్యదర్శిలుగా వెన్నమనేని శ్రీనివాసరావు మీసాల కృష్ణ కోశాధికారిగా తాండ్ర భీమ్రావు, ప్రచార కార్యదర్శిగా గోకులకొండ మెహర్ కృష్ణ సలహాదారులుగా దొంతిని అంజన్ రావు చెప్పాలా ఆంజనేయులు గంధం నారాయణ తుపాకుల సత్యనారాయణ వినమనేని రామ్ రావు పెంట బాలయ్య కోల దేవయ్య మారవేణి మల్లేశం కమిటీ సభ్యులుగా చేని రాజు కోల హరీష్ కోల శంకర్ సూత్రం సత్యనారాయణ పయ్యావుల వెంకటేష్ పల్లె శ్రీనివాస్ దరిపెల్లి శ్రీకాంత్ వల్లాల ప్రశాంత్ రూకండ్ల పెద్ద రాజేశ్వర రావు బొంపెల్లి



శ్రీనివాసరావు కడపత్రి శ్రీనివాసరావు జిందం లక్ష్మీపతి ఉత్తూరి శ్రీనివాస్ కోల రాజయ్య మెరుపాల విజయ్ రాగుల అజయ్. సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ కమిటీ సభ్యులందరికీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు పొన్నం సత్యనారాయణ గొర్రె ఎల్లం పొన్నం చంద్రమౌళి గార్లు పాల్గొనడం జరిగింది.

# పర్యావరణాన్ని మెరుగుపరచడమే లక్ష్యం

## జోనల్ కమిషనర్ మండా మకరందు

వాస్తవం : రాజేంద్రనగర్

స్థానిక పర్యావరణాన్ని మెరుగుపరిచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని జోనల్ కమిషనర్ మండా మకరందు అన్నారు. జిహెచ్ఎంసి 99 రోజుల ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పీరంచెరువు వద్ద స్వచ్ఛ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. కమ్యూనిటీ భాగస్వామ్యంలో భాగంగా చెరువు పరిసరాలను జిహెచ్ఎంసి సిబ్బంది శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ... స్వచ్ఛ సండే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలను భాగస్వామ్యం చేసి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడం అని తెలిపారు. చెరువుల తోపాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధుల నియంత్రణకు కృషి చేస్తామన్నారు. త్వరలోనే స్థానిక బస్తీ వా



సులతో సమీకృత సమావేశం నిర్వహించి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో సిబ్బంది డ్రోన్ సాయంతో దోమల మందును పిచికారి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, డిపిఓ స్వాతి, ట్రైనీ గ్రూప్ వన్ అధికారులు, యూసీడి, ఎంటమాలజీ, శానిటేషన్ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు, ఈఎంఓహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అజారుద్దీన్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్



వాస్తవం జూబ్లీహిల్స్

ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా మంత్రి( మైనారిటీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ) మొహమ్మద్ అజారుద్దీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నిండాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీజేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, అందరిని అభిమానించే వెంకట్ యాదవ్,, కంటెస్టెడ్ కార్పొరేటర్ సాయినాథ్ యాదవ్‌తో పాటు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మనసున్న మనిషి, అందరినీ కలుపుకొని పోయే ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.





జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్ల హక్కుల కోసం...

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



సాధు సత్యనారాయణ

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తెలంగాణ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాలా గౌడ్ కుటుంబాన్ని ఆదివారం వార్డు సభ్యులు సాధు సత్యనారాయణ ముదిరాజ్,బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రమర్శించారు.బాల గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి,మనోధైర్యాన్ని కల్పించారు.వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తమ వంతు సహాయంగా 18 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాదు సత్యనారాయణతో పాటు నాయకులు లక్ష్మణ్ యాదవ్,అరుణ్,రమేష్,శ్రీకాంత్,శివ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమాన్ని తిలకించిన రైతులు

**రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి**
**ప్రత్యక్ష కార్యక్రమాన్ని కనులారా చూసిన రైతులు**
**రైతే రాజు అని రుజువు చేసిన ముఖ్యమంత్రి**
**ఆత్మ కమిటీ ఛైర్మన్ ఇందుల గోపాల బుచ్చిబాబు**

వాస్తవం : చర్ల

తెలంగాణలో యాసంగి పంట పెట్టుబడి సాయం కింద మార్చి 22, 2026న రైతు భరోసా (గతంలో రైతుబంధు) మొదటి విడత నిధులను ప్రభుత్వం ఆదివారం విడుదల చేస్తోంది. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్ రెడ్డి ఖాతాల్లోకి జమ చేసారు.ఈ ఏడాది 3 విడతల్లో మొత్తం రూ. 9,000 కోట్లు అందించనున్నారు ఈ కార్యక్రమాన్ని చర్ల మండలం సత్యనారాయణపురం రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొని ముఖ్యమంత్రి విడుదల చేసిన రైతు భరోసా కార్యక్రమాన్ని భద్రాచలం కాన్సెన్సీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు ఏఈఓ రామకృష్ణ సత్యనారాయణపురం సర్పంచ్ గౌతమి, ఆర్ కొత్తగూడెం సర్పంచ్ రవికుమార్, కలివేరు సర్పంచ్ తెల్లం లక్ష్మణ్, పెద్దపల్లి సర్పంచ్ కనితి రామకృష్ణ, బోధానెల్లి సర్పంచ్ వన్ జామ్ సింగయ్య దొర, మరియు రైతులు భూపతి రాజు సత్యనారాయణ రాజు మండల ప్రభాకర్, కనితి నాగేశ్వరరావు, పుర ప్రముఖులు మహిళా రైతులు ఆదర్శ రైతులు గ్రూప్ వాళ్ళు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని తిలకించి ఆనందించారు.





# ఉగాది పురస్కారం అవార్డు గ్రహీతకి సన్మానం

వాస్తవం : వేములవాడ

వేములవాడమున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లి వాస్తవ్యులు, వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న విక్కుర్తి లక్ష్మీనారాయణ తెలంగాణ సాహితీ కళా సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఉత్తమ ఉపాధ్యాయ ఉగాది పురస్కారం అవార్డు పొందిన సందర్భంగా లక్ష్మీనారాయణ ని ఆదివారం స్థానిక నాయకులు, యువకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు సంగ స్వామి యాదవ్ మాట్లాడుతూ.... మనసున్న మారాజు మా లక్ష్మీనారాయణ అవార్డు పొందడం అభినందనీయమని, గతంలో కూడా ఉత్తమ ఉపాధ్యాయునిగా అనేక అవార్డులు పొందాడని, వృత్తి పరంగా ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు ఎనలేని సేవలందిస్తున్నారని, తన స్వంత డబ్బులు వెచ్చించి విద్యార్థులకు కావలసిన నోటు పుస్తకాలు, అభ్యసన సామాగ్రి తానే అందిస్తున్నాడని, విద్యార్థులకు తన పర్యవేక్షణలో మధ్యాహ్న పౌష్టికాహారాన్ని అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాడని, అటెండర్ కొట్టాల్సిన బడిగంట తానే కొడతాడని, విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, పాటలు కార్యక్రమాన్ని తానే నిర్వహిస్తాడని, ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యా బోధన విజయవంతం కావడానికి ఎంతో కృషి చేస్తున్నారని, స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులకు దగ్గరకు వెళ్లి వారికి అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలంటూ పలు కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుతున్నాడని,తన ప్రత్యేక శిక్షణ పర్యవేక్షణలో ఎంతోమంది విద్యార్థులు నవోదయ, గురుకుల సీట్లు సాధించారని, వృత్తిపరంగా ఇదిలా ఉంటే సమాజానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని, తనకు తెలిసిన వారు ఎవరైనా కష్టాల్లో ఉంటే అన్ని తానై చూసుకుంటాడని, గతంలో 29 సార్లు రక్తదానం చేశాడని, దీంతోపాటు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధనలో చందుర్తి రాజకీయ జేఏసీ మండల కన్వీనర్ గా తనదైన శైలిలో నిఖార్సయిన తెలంగాణ వాదిగా ఉద్యమాన్ని ముందుకు నడిపాడని, మండల స్థాయి రాస్తారోకో, ధర్నాలను విజయవంతం చేయడంతో పాటు మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెలో కీలక పాత్ర పోషించాడని, తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి, మూడు నెలలు ఉపాధ్యాయ విధుల నుండి సస్పెండ్ అయ్యాడని, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఇనుము, ఉక్కు సేకరణ చందుర్తి ఏక్తా ట్రస్ట్ మండల కన్వీనర్ గా క్రియాశీలక పాత్ర పోషించాడని, విద్యాబోధనల్లో, సామాజిక సేవలో అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా నడుస్తున్న ఈ కాలంలో తనవంతుగా ఏదో చేయాలని ఆయన చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల తిరుపతిరెడ్డి, స్తంభంపల్లి తిరుపతి, పులి సంపత్, పాశం కిషన్, తంపుల అంజయ్య, చేర్ల రమేష్, చందనం శ్రీనివాస్, గుర్రం పవన్, నాగి రాందాస్, గుడిసె శంకర్ పాల్గొన్నారు.



# ఇల్లందలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కమిటీ ఎన్నిక

వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం ఈ రోజు ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం లోని అడప కనకయ్య కళాప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో గ్రామ యువత ఉత్సాహంగా ముందడుగు వేసింది. ఈ మేరకు ఆదివారం నాడు "ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ"ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 19 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ విగ్రహ ప్రతిష్టాపన మరియు తదుపరి కార్యక్రమాలను పర్యవేక్షించనుంది.నూతన కార్యవర్గ వివరాలు:అధ్యక్షుడు: జోగుల సంపత్ ప్రధాన కార్యదర్శి: సట్ల అనిల్ గౌడ్ కోశాధికారి: పెందోట పవన్ (మహంత్) కార్యదర్శి: మడ్డి శివకుమార్ ఉపాధ్యక్షులు: బేతి ప్రసన్న కుమార్, మూల రాము, బొంతల రాజు యాదవ్, బొల్లం సాయికుమార్, అబర్ల శ్రీకాంత్.సహాయ కార్యదర్శి: మునుకుంట్ల దిలీప్ సహాయ కోశాధికారులు: పల్లె రాకేష్, మచ్చ రాజు.కార్యవర్గ సభ్యులు:వేల్పుల కార్తీక్, అమరాజు శ్రవణ్, అంబటి శివ మణి, విరబోయిన వంశీ, తాండ్ర హరీష్, మచ్చ రాము, మల్లెపాక రాకేష్‌లను సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, గ్రామంలో విగ్రహ ఏర్పాటును అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలోని యువత అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం లోని అడప కనకయ్య కళాప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో గ్రామ యువత ఉత్సాహంగా ముందడుగు వేసింది.



ఈ మేరకు ఆదివారం నాడు "ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ"ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 19 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ విగ్రహ ప్రతిష్టాపన మరియు తదుపరి కార్యక్రమాలను పర్యవేక్షించనుంది.నూతన కార్యవర్గ వివరాలు:అధ్యక్షుడు: జోగుల సంపత్ ప్రధాన కార్యదర్శి: సట్ల అనిల్ గౌడ్ కోశాధికారి: పెందోట పవన్ (మహంత్) కార్యదర్శి: మడ్డి శివకుమార్ ఉపాధ్యక్షులు: బేతి ప్రసన్న కుమార్, మూల రాము, బొంతల రాజు యాదవ్, బొల్లం సాయికుమార్, అబర్ల శ్రీకాంత్.సహాయ కార్యదర్శి: మునుకుంట్ల దిలీప్ సహాయ కోశాధికారులు: పల్లె రాకేష్, మచ్చ రాజు. కార్యవర్గ సభ్యులు:వేల్పుల కార్తీక్, అమరాజు శ్రవణ్, అంబటి శివ మణి, విరబోయిన వంశీ, తాండ్ర హరీష్, మచ్చ రాము, మల్లెపాక రాకేష్‌లను సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, గ్రామంలో విగ్రహ ఏర్పాటును అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామంలోని యువత అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు.

# మార్చి 23 నుండి 30 వరకు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుక్ దేవ్‌ల 95వ వర్ధంతి సభలు

వాస్తవం : జైపూర్

బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు జెండాఎత్తి విప్లవాగ్ని రగిలించిన యువ కిషోరాలు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా జరపాలని ్రాణాఖ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ పిలుపు నిచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ్రాణాఖ రాష్ట్ర కమిటీలు ప్రచురించిన భగత్ సింగ్ 95వ వర్ధంతి వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ్రాణాఖ జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ మాట్లాడుతూ.....భారత దేశంలో సామ్యవాదం, సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం, సమసమాజాన్ని స్వప్నించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరులై నేటికీ 95 ఏండ్లు గడుస్తుందని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి యుక్త వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన యోధులని అన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ పై



పొగ బాంబులు విసిరి వెన్నులో వణుకు పుట్టించారని అన్నారు. భగత్ సింగ్ సాహసం, తెగువ, త్యాగనిరతి,దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు. నాడు అనేకమంది యువకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేస్తే నేటి యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రావ్యాల మత్తులో మునుగుతూ ప్రశ్నించడం మరిచి పోయారని అన్నారు. పాలకుల పాదాసేవలో పడి కులం, మతం అంటూ విద్వేషాలు రెచ్చగొట్టే వారివెంటే ఉంటున్నారని అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక యువత ఉద్యోగాలు లేవని, రైతు, కార్మిక చట్టాలు కార్పొరేట్ కు అనుకూలంగా మలచబడ్డాయని అన్నారు. మహిళలకు రక్షణ లేదని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని తెలిపారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయేల్ సంయుక్త దాడిని ఇరాన్ పై కొనసాగిస్తుంటే కనీసం నివారించే వైపుగా కేంద్రం లేదని అన్నారు. ఫలితంగా గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు.అమెరికా సామ్రాజ్యవాద దాడులు, దేశంలో మోదీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను నిరసిస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ్రాణాఖ నాయకులు గని , సంజయ్,అభిరామ్, రాహుల్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కనీసం 20 శాతం బడ్జెట్‌ను కేటాయించాలి

## పి ఆర్ సి ప్రకటించి అమలు చేయాలి

## ఉద్యోగ విరమణ ప్రయోజనాలు విడుదల చేయాలి

వాస్తవం : సిరిసిల్ల

ప్రభుత్వం విద్య రంగానికి కనీసం 20 శాతం బడ్జెట్ ను కేటాయించాలని, పి ఆర్ సి ప్రకటించి అమలు చేయాలని, పదవి విరమణ ప్రయోజనాలు విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ డిమాండ్ చేసింది. టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 24న జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. సిరిసిల్లలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమానాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య లు మాట్లాడుతూ...అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ బడ్జెట్ ను కేటాయించి ప్రకటిత విద్యా లక్ష్యాలను వమ్ము చేశారని ఆరోపించారు.మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ.3,24,234 కోట్లలో కేవలం విద్యారంగానికి 26,674 ఓట్లు కేటాయించారని, ప్రస్తుత బడ్జెట్ లో గత సంవత్సర కేటాయింపులకు కేవలం 0.63 శాతం మాత్రమే పెంచి కేటాయింపులను 8.23 శాతం కుదించారని, విద్యా వ్యవస్థను సమూలంగా మారుస్తామని అట్టహాసంగా ప్రకటిస్తూ, ఉన్న స్కూళ్లను బలోపేతం చేయడం విస్మరించి ఇ




ంటిగ్రేటెడ్ స్కూల్ అంటు, పబ్లిక్ స్కూల్ అంటు విద్యా కమీషన్ రిపోర్ట్ వచ్చిన తరుణంలో దిగువ స్థాయిలో విద్యా రంగానికి కేటాయింపులు జరపడం గర్హనీయమని, ఈ బడ్జెట్ వల్ల విద్యారంగం మరింత కునారిల్లి పేదలు నాణ్యమైన విద్యను పొందలేని పరిస్థితులు ఉత్పన్న మవడమే కాకుండా, అరకొర వసతులతో ఉన్న పాఠశాల వ్యవస్థ, మరింత దుర్భర స్థితిలోకి నెట్టివేయబడుతుందని అన్నారు.విద్యారంగ బలోపేతానికి కొఠారి కమీషన్ తో పాటుగా అనేక మంది విద్యావేత్తలు, ఉపాధ్యాయ ఉద్యమ సంఘాలు బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం కేటాయింపులు జరుపాలని దశబ్దాలుగా డిమాండ్ చేస్తున్నాయని, పాలక పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ ను కేటాయిస్తామని హామీ పడుతూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తామిచ్చిన మాటను సైతం నిలబెట్టుకోక పోవడం శోచనీయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పాలకుల నిర్లక్ష్యం వల్ల 2021-22 లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 27 లక్షల విద్యార్థుల సంఖ్య నేడు 16 లక్షలకు పడిపోయిందన్నారు. నాణ్యమైన విద్య, తరగతి గదుల నిర్మాణం, ఉపాధ్యాయుల నియామకం, భౌతిక వసతులు, సానిటేషన్, కంప్యూటర్, గ్రంథాలయాలు, స్పోర్ట్స్ ను తదితర విషయాల అభివృద్ధి మొత్తం బడ్జెట్ కేటాయింపుల పైననే ఆధారపడుతుందన్నారు.తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్ట్ ప్రకారం అత్యంత నిర్లక్ష్యానికి గురికాబడ్డ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వం ఈ బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయింపులు జరుపాలని కోరారు.రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో విడుదల చేయాలని, టీచర్ల పెండింగు బిల్లులు, పీఆర్ సి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల మార్చి 24న జిల్లా కేంద్రంలో టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నూగురి దేవేందర్, జిల్లా కార్యదర్శి చకినాల రామచంద్రం, వేములవాడ మండల అధ్యక్షులు బొజ్జ కృష్ణ, రూరల్ అధ్యక్షులు శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షులు సంజీవ్, రుద్రంగి మండల అధ్యక్షులు బాలరాజు, పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టుకు లెక్క చెప్పాల్సిందే

## రూల్స్ ప్రజలకే మాకు కాదు

వాస్తవం : రాజేంద్రనగర్

కొంతమంది నిర్లక్ష్యం భావితరాల తాగునీటి అవసరాలకు తూట్లు పొడుస్తున్నట్లుగా ఉంది. ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా కాపాడినప్పుడే అసలైన ప్రపంచ జల దినోత్సవానికి అర్థం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది అవసరాలకు ఉపయోగపడే నీటిని లెక్క చేయకుండా వృధాగా ఖర్చు చేయడం నిర్లక్ష్యంగా వాడకం పరిపాటైపోయింది. ఒకపక్క తాగునీటి సరఫరా సక్రమంగా లేక జనాల పాట్లు, ఇక్కట్లు. మరోపక్క అధికారుల నిర్లక్ష్యంతో తాగునీటి వృధా. తాజాగా రాజేంద్రనగర్ జోన్ లక్ష్మీ గుడా గ్రామంలో హనుమాన్ టెంపుల్ వద్ద గత మూడు నాలుగు రోజులుగా తాగునీరు వృధాగా పోతున్న దృశ్యాలు కనిపించాయి. నిరంతరాయంగా 24 గంటలు



వృధాగా ఎన్ని వేల లీటర్ల తాగునీరు వృధాగా పోయిందో అర్థం చేసుకోవచ్చు. తాగునీటి పైప్లైన్ పగిలిపోవడంతో ఈ సమస్య తలెత్తింది. దీంతో రహదారి దుర్గంధ భరితంగా తయారైంది. పగిలిపోయిన పైప్లైన్ కు తూతు మంత్రంగా మరమ్మతులు చేయడంతో సమస్యలు పునరావృతం అవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జలమండలి అధికారులు పలుమార్లు మరమ్మత్తులు చేసినా సరైన పరిష్కారం జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎండాకాలం వచ్చిందంటే తాగునీటి దందాలు షరా మామూలు అయిపోయాయి.ఇది అంతా ఒక ఎత్తు అయితే అధికారుల వ్యవహార శైలి మరో విధంగా ఉంది. తాగు నీటి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జరిమానాలతోపాటు కఠిన చర్యలు తప్పవని జలమండలి అధికారులు ప్రజలకు హెచ్చరిస్తుంటారు. మరి అధికారుల నిర్లక్ష్యంతో తాగునీరు కొన్ని రోజులుగా వృధాగా పోతుంటే ఎవరు బాధ్యత వహిస్తారనేది ప్రశ్న. రూల్స్ ప్రజలకే మాకు కాదు అన్నట్టుగా అధికారుల వ్యవహార శైలి ఉందని ప్రజలు మండిపడుతున్నారు. ఎండలు తీవ్రమవుతుండడంతో చాలా ప్రాంతాలలో ప్రజలు తాగునీటికి నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి వృధాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో గ్రామీణ పేదల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

వాస్తవం : మోత్కూర్

బొల్లు యాదగిరి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర బడ్జెట్లో గ్రామీణ పేదల, ప్రజా సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి విమర్శించ్చారు. ఆదివారం రోజున మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ సమావేశం ఎన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, ఆత్మీయ భరోసా అమలుకు అదనపు నిధులు కేటాంచలేదని, కొత్త రేషన్ కార్డుల మంజూరు అంశం ప్రస్తావనే లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నిబంధనల మేరకు ఉపాధి హామీ పథకానికి రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించవలసి ఉండగా ఒక్క రూపాయికూడ కేటాంచలేదని, ఇది గ్రామీణ పేదల మోసంచేయడమేనని అన్నారు. ఈ పథకాన్ని 2005 లో అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చిందని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండికూడా నిధులు కేటాంచకుండా ఉపాధి హామీ పథకాన్ని తూట్లు పొడవడం విచారకరమని అన్నారు. ఆరు గ్యారెంటిల అమలుకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఆశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశే మిగిలిందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు



ఏడాదికి 12 వేలు వాగ్దానం చేసి కేవలం 600 కోట్లు మాత్రమే కేటాయించి చేతులెత్తిందని విమర్శించ్చారు. కౌలు రైతుకు 15 వేలు, ప్రతి మహిళకు 2500 లు, తులం బంగారం గురించి ఆర్థికమంత్రి మాటకూడా మాట్లాడలేదని, కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డులకు అదనపు నిధులు కేటాంచక పోవడం లబ్ధిదారుల మోసంచేయడమే నని అన్నారు. ఇది గ్రామీణపేదల, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్ గా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్ రెడ్డి, ఎన్నం కలమ్మ గానగాని అండాలు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ అభివృద్ధికి సమిష్టిగా పాటుపడాలి

వాస్తవం : మోత్కూర్

మోత్కూర్: ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి సమిష్టిగా పాటుపడాలని సంఘం మండల అధ్యక్షులు ఇరుకుల వెంకన్న అన్నారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో పట్టణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మొగుళ్ల పెల్లి సోమయ్య గత ఐదు సంవత్సరాలు చేసిన అభివృద్ధి, సంఘం లావాదేవీలు, నిర్వహించిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ సమాజంలో మన సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని కోరారు. అనంతరం పట్టణ సంఘం నూతన కమిటీని మండల అధ్యక్షులు ఇరుకుల్ల వెంకన్న గారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణ సంఘం అధ్యక్షునిగా మొగుళ్ళపల్లి సోమయ్య గారిని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బందారు రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా మురారి శెట్టి శ్రీధర్, ,గా-గా బద్ది శెట్టి సంతోష్, ఉపాధ్యక్షులుగా బుక్క విశ్వనాథం,సోమ లింగయ్య,అనంతల అశోక్, కార్యదర్శులుగా బుక్క చంద్రశేఖర్, ఇమ్మడి రమేష్, పందిరి వెంకన్న, గౌరవ సలహాదారులుగా బుస్స శ్రీనివాస్, మిట్టపల్లి నాగేష్, గౌరు శ్రీనివాస్,సోమ నర్సయ్య, అనంతుల వెంకట



య్య, పల్లెర్ల వెంకన్న ,కార్యవర్గ సభ్యులుగా మాశెట్టి వెంకన్న, సోమ కార్తీక్ ,రాపాక శంకర్, సోమ కిరణ్ ,ఇమ్మడి వినోద్, తోనుపునూరి చంద్రశేఖర్ ,అల్లాడి సోమేశ్వర్ లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మొగుళ్ళపల్లి సోమయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతానని తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు పాల్గొన్నా సోమ సంతోష్, తిపిరిశెట్టి శ్రీనివాస్, గౌరు చంద్రశేఖర్, మండల కార్యదర్శి గుండా రాములు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన మురళీ కృష్ణ

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బాల మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఆయన మరణంతో భార్య సంధ్య, కూతురు సాయి ప్రణిత, కొడుకు వినయ్ ఆర్థికంగా మరియు మానసికంగా కష్టాల్లో మిగిలారు.ఈ విషయం తెలుసుకున్న మురళి కృష్ణ వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, "మేమున్నాం" అని భరోసా ఇచ్చారు. తన వంతుగా 50 కిలోల నాణ్యమైన బియ్యం అందజేశారు. అదేవిధంగా ఆర్ డి వి. ట్రైలర్కు చెందిన రాయని సత్తవ్వ రూ.2000 ఆర్థిక సహాయం అందించారు."బాల మహేందర్ లేకపోయినా, ఆ కుటుంబం తలదించుకోకూడదు. దాతలు ముందుకు వచ్చి పిల్లల చదువు, రోజువారీ అవసరాలకు తోడ్పడాలి" అని మురళి కృష్ణ పిలుపునిచ్చారు.ఈ సేవా



కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు వనం రమేష్, గోషిక శ్రీను, రాపెల్లి రమేష్, దీ-ా పార్టీ ఎల్లారెడ్డిపేట అధ్యక్షుడు ఎడ్ల సందీప్, దాసు సాయి తేజ, లింగాల సందీప్, జీడి రమేష్, రొడ్డ సతీష్, చందనం శివరామకృష్ణ, 5వ వార్డు సభ్యుడు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు పట్టణంలో కోటి 87 లక్షల నిధులతో అమృత్ 2.0 పథకం ద్వారా కుమ్మరి కుంట పునర్జీవ అభివృద్ధి



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

చెన్నూరు నియోజకవర్గంలో కుమ్మరికుంట అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్తో కలిసి మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో శాశ్వత మంచినీటి కరువు తొలగిస్తాం..త్రాగునీటిని అందిం చడానికి చెన్నూర్ నియోజకవర్గంలో 100 కోట్లతో అమృత స్కీమ్ పథకానికి నిధులు మంజూరు అయ్యాయి.నిర్మాణ ప నులు జరుగుతున్నాయి.మిషన్ భగీరథ ఫెయిల్యూర్ ప్రాజె క్ట్.45 కోట్లతో చెన్నూరుకు మంచి నీళ్లు తీసుకు రావడానికి గోదావరి నుంచి లింక్ కనెక్టివిటీ కి కృషి చేస్తున్నాం.దీని పై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కలిశా.నిధులు ఇవ్వాలని అడి గాను .త్వరలో చెన్నూరు నియోజకవర్గంలో మంచినీటి కరువు ఉండదు.కోటి 87 లక్షలతో కుమ్మరి కుంట సుందరీకరణ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. టూరిజం సెంటర్ చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ పెద్దింటి పద్మ – శ్రీనివాస్ , వైస్ చైర్మన్ నాయకపు వినయ్ కుమార్ , మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి , మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిధులలేమితో నిలిచిన, చేనేత రుణమాఫీ, నేతన్న పొదుపు, నేతన్న భరోసా




ఏండ్లు గడచిన బాధిత
కుటుంబాలకు అందని ఎక్స్గ్రేషియా
చేనేతకు నిరాశే మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్
చేనేత రక్షణ, హామీల అమలుకు 2000 కోట్లు కేటాయించాలి

వాస్తవం : మోత్కూర్

గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేనేత పరిశ్రమ పరిరక్షణ, ప్రభుత్వ హామీల అమలుకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు 2000 కోట్లు కేటాయించాలని, కాని బడ్జెట్లో కేవలం 258 కోట్లు మాత్రమే కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని విమర్శించ్చారు. అదివారం రోజున మోత్కూర్ మండల కేంద్రంలో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ....ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా, దాదాపు సంవత్సరన్నర గడచిన నిధుల లేమితో ఇప్పటికి అమలు కాలేదని, (త్రిఫ్ట్) నేతన్న పొదుపు పథకంలో కార్మికులు ప్రతినెల ఆర్ డి (వన్)లో జమచేస్తున్నప్పటికి, ప్రభుత్వం జమచేయవలసిన ఆర్ డి (టూ)లో దాదాపు పది నెలలుగా పెండింగ్ ఉన్నాయని తెలిపారు. చేనేత కొత్త పెంక్షన్ల కోసం నేతన్నలు ఏండ్లుగా ఎదిరిచూస్తున్నారని, చేనేత కార్మికుడు మరణిస్తే చెల్లించవలసిన ఎక్స్ గ్రేషియా సంవత్సరాలు గడచిన బాధిత కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. చేనేత పరిశ్రమ పరిరక్షకు హామీల అమలుకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని, కాని ప్రభుత్వం కేవలం 258 కోట్లు కేటాయించి, చేతులుదులుపుకోవడం సరికాదని, ఇచ్చిన హామీల అమలుకు 2000 కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రోడ్డు పనులు ప్రారంభించాలంటూ యువకుల ధర్నా

వాస్తవం : దౌల్తాబాద్

సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం పరిధిలోని గుర్రాల సోఫా వద్ద ఆదివారం గ్రామాల యువకులు ఆందోళనకు దిగారు. దౌల్తాబాద్ మండలం హైమద్ నగర్ చౌరస్తా నుంచి నాచారం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాలుగా రహదారి గుంతలు పడి పూర్తిగా పాడైపోయిన రోడ్డు కారణంగా ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డు పూర్తిగా చెరువులా మారి ప్రయాణం ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. అత్యవసర సేవలకు వెళ్లే అంబులెన్స్‌లు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అదే విధంగా, పలు మార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని యువకులు ఆరోపించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరసన చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించకపోతే అన్ని గ్రామాల యువకులను ఏకం చేసి రోడ్లను దిగ్బంధం చేస్తామని, మరింత తీవ్రస్థాయి ఉద్యమానికి



దిగుతామని హెచ్చరించారు.ధర్నా విషయం తెలుసుకున్న తోగుట సిఐ లతీఫ్ ఫోన్ ద్వారా యువకులతో మాట్లాడి, సమస్యపై స్పందించారు. మంగళవారం కలెక్టర్‌ను కలిసి రహదారి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వగా యువకులు తాత్కాలికంగా ధర్నాను విరమించారు. అయితే ఇచ్చిన హామీ అమలు కాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, అవసరమైతే రహదారుల దిగ్బంధం, నిరసనలు మరింత ఉధృతం చేస్తామని యువకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బేగంపేట, అప్పాయిపల్లి, వడ్డేపల్లి, దొడ్లపల్లి, మాచినపల్లి గ్రామాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



వాస్తవం : మంచిర్యాల

మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్డులో మార్చి 19న జరిగిన దీపక్ (35) హత్య కేసులో నిందితులైన భీమిని సంజీవ్ (28), పల్లంగూడ, కాసిపేట మండలం నివాసి మరియు సీడం దీపక్ (37), ఆహెరి, మహారాష్ట్ర నివాసిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకుని, వారిని మంచిర్యాల కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు పట్టణ సీఐ ప్రమోద్ రావు తెలిపారు. అదేవిధంగా, లక్షణపేట ప్రాంతానికి చెందిన వ్యక్తులు అందించిన సమాచారం ఆధారంగా నిందితులను పట్టుకున్నట్లు ఆయన వివరించారు.

# పురాతనం నుండి కాలక్రమేణ అధునాతం

## "ద హ్యూమన్ ఆర్ట్"ని రచించిన గొట్టె అనిరుద్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శభాష్ గొట్టె అనిరుద్

వాస్తవం : చందుర్తి

పురాతనం నుండి కాలక్రమేణ శాస్త్రసాంకేతికంగా అధునాతనంగా ముందుకు సాగుతోంది. శాటిలైటరీ,కంప్యూటరీకరణతో దినదినాభివృద్ధి జరుగుతోంది. జనజీవనం నవ జనజీవనంగా మారుతోంది.వాటికి ప్రేరణతో చందుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ గొట్టె ప్రభాకర్ చిన్న కుమారుడు గొట్టె అనిరుద్ తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో "ద హ్యూమన్ ఆర్ట్" పఠికం రచించాడు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ నివాసంలో ఆదివారం ఆది శ్రీనివాస్ పఠికం ఆవిష్కరించారు.అనిరుద్ వృత్తి రీత్యా సాఫ్ట్ వేర్ ఉద్యోగి అయినప్పటికి తన ఖాళీ సమయాల్లో రచన, వ్యాసంగంచేయడం అభినందనీయమని, భవిష్యత్ లో మరిన్ని రచనలు చేయాలని శ్రీనివాస్ ఆకాక్షించారు."ద



హ్యూమన్ ఆర్ట్స్" పుస్తకం పలువురులకు మార్గదర్శకంగా నిలుస్తుందని శభాష్ అనిరుద్ అంటు అభినందించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్ పి టి సి నాగం కుమార్, చందుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యంగౌడ్, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఇందూరి మధు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారం రామచంద్రం, వొలిమినేని నిత్యానంద రావు ,బత్తుల వసంతరావు, నేరళ్ల దేవయ్య, పొంచెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో బాల్యమిత్రులు



వాస్తవం : మోత్కూర్

హరివిద్యాలయం2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేయడం జరిగింది ఇటి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు సార్ రవి సార్ సంపత్ సార్ మదన్ మోహన్ సార్ కవిత మేడం మానస మేడం రజిని మేడం విద్యార్థులు ధనుంజయ్ మహేష్ దయాకర్ శ్రీను ఎండి హాజీ రమేష్ రవీందర్ విమల ఇంద్రజ శ్రీలక్ష్మి మాన్సింగ్ జబ్బర్లాల్ రవి సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



వాస్తవం : మోత్కూర్

2006 2007 విశ్వభా రతి ఉన్నత పాఠశాల మోత్కూర్ పూర్వ విద్యార్థులు కలిసి మమ్మద్ బిపాషా భర్త రహీం అకాల మృతి చెందడంతో మిగతా తరగతి స్నేహితులు అందరూ కలిసి 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు తమతోపాటు బాల్యం నుండి విద్యాభ్యాసం చేసిన స్నేహితురాలు భర్తను కోల్పోవడంతో మిగతా స్నేహితులందరూ కలిసి వారి కుటుంబాన్ని ఓదార్చి సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వ భారతి పూర్వ ఉపాధ్యాయుడు బయ్యని రాజు తొట్ల నరేష్ కంసాని రాజిరెడ్డి అంబటి శ్రీకాంత్ వనం మహేష్ శ్రీకాంత్ రెడ్డి సాయి కిరణ్ రెడ్డి పరశురాములు దండవేణి మంజుల గంగుల ప్రియాంక నిలిగొండ భాగ్యలక్ష్మి వంగ సంధ్య మామిడి ఉష హేమలత స్వప్న లోడంగి జ్యోతి ఎండి బి పాషా పాల్గొన్నారు.

# దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

## దంత వైద్యురాలు వనిత మల్లన్నపేటలో ఉచిత దంత వైద్య శిబిరం

వాస్తవం : జగిత్యాల

దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉందని జగిత్యాలకు చెందిన సృజన డెంటల్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్. వనిత అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో డా. సృజన డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వనిత ఉచిత దంత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించి గ్రామ ప్రజలకు దంత పరీక్షలు చేసి, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ శిబిరానికి సుమారు 100 మంది ప్రజలు దంత వైద్య సేవలకు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు.ఈ సందర్భంగా వైద్యులు వనిత మాట్లాడుతూ ప్రతిరోజూ దంత పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా డెంటల్ చెకప్ చేయించుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను




మరింతగా నిర్వహించేందుకు నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మీ - మల్లారెడ్డి , నాయకులు అవారీ చందు,కడమండ వెంకటి,గ్రామ యువకులు,ప్రజలు, మాన్‌కైండ్ ప్రతినిధి దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.